APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 37  గుంటూరు,    శుక్రవారం  17 - 10 - 2025    పేజిలు : 4    వెల. 2 /-




## మండ చిన వీర రాఘవ రెడ్డి లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం అన్నదానం



**బిక్కవోలు క్రైం కౌంటర్ అక్టోబర్ 16.** అన్ని దానం లలోకి అన్నదానం మిన్న, ఏ కార్యక్రమం మొదలు పెట్టినా అన్నదానం తో ప్రారంభిస్తే ఆ కార్యక్రమం విజయవంతం కావడం జరుగుతుంది అని పెద్దలు తెలిపారు. స్వర్గస్తులు అయిన వారి పేరుతో అన్నదానం జరిపి ఆకలి తో ఉన్న వారి ఆకలి తీరిస్తే వారికి ఆత్మ శాంతి కలుగుతుంది అని శాస్త్రాలు తెలుపుతున్నాయి.

తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామస్తులు స్వర్గీయ మండ చిన వీర రాఘవ రెడ్డి లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు విజయలక్ష్మి ప్రకాష్ రెడ్డి లు ఈ రోజు బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి ఆకలి తీర్చారు.

ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని ఈ దంపతుల ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ జీవించినంత కాలం అందరినీ విద్యావంతులు గా తీర్చిదిద్దడం మినహా మరే ఇతర వ్యాపకం లేని గొప్ప ఉపాధ్యాయులు అని, ఎటువంటి వివాదంలు లేని గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అని, స్కూల్ సమయం అని కాకుండా మిగిలిన సమయం కూడా విద్యా బోధన కే కేటాయించి, కుటుంబం కన్నా విద్యార్థులే ముఖ్యం గా జీవించిన మహోన్నత వ్యక్తి హిందీ మాస్టారు అని తెలిపారు.

ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి హిందీ మాస్టారు వీర రాఘవ రెడ్డి వారి భార్య లక్ష్మి ల ఆత్మ శాంతి కోరుతూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు..

బ్రతికి ఉన్న తల్లి తండ్రులనే అనాధ ఆశ్రమం లలో చేర్పిస్తున్న ఈ రోజులలో స్వర్గస్తులు అయిన తలి తండ్రుల పేరుతో సేవా కార్యక్రమంలు నిర్వహిస్తున్న ప్రకాష్ రెడ్డి విజయలక్ష్మి దంపతులను ట్రస్ట్ కార్యవర్గం ప్రశంశించారు.

## కర్నూలు లో జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న భాష్యం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ప్రధానమంత్రి మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేసి జీఎస్టీ అవగాహన బహిరంగ సభలో పలువురు మంత్రులు మరియు ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్న గుంజా గంగారావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** సూపర్ జివిస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో పాల్గొన్నారు బెల్లంకొండ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు .ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ జివిస్టిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . జీఎస్టీ వలన కలిగే ఉపయోగాలు గ్రామంలోని ప్రజలకు తెలియజేశారు . కూటమి ప్రభుత్వం చేపట్టిన జివిస్టి వలన గృహపకరణాలు, ఎలక్ట్రిక్ పరికరాలు, వ్యవసాయ ఆధారిత పరికరాలపై, భారీగా లబ్ధిదారులకు ఊరట లభించింది అని తెలియజేశారు . ఇది కూటమి ప్రభుత్వం ప్రజల పట్ల చూపే నిబద్ధతని గంగారావు అన్నారు . ఈ కార్యక్రమంలో రాంబాబు, ఆనంద్, మణికంఠ, నితీష్, ఏసు పదం, తమ్మిశెట్టి వెంకటగిరి, కూటమి అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు

## సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు డీజీపీ హరీష్ గుప్తా

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా :** సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డిజిపి హరీష్ గుప్తా గురువారం అన్నారు

'వ్యక్తులు, వ్యవస్థల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా, దురుద్దేశాలు ఆపాదిస్తూ, అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అనుచిత, విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని

రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచా రాలు చేస్తున్న కొందర్ని ఇప్పటికే గుర్తించామని

తప్పుడు వార్తలు ప్రచారం చేయడమూ నేరమేననిసామాజిక మాధ్యమ పోస్టుల ద్వారా సమాజంలో ఉద్రిక్తతలు సృష్టించేందుకు యత్నించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు ఎంతటి పెద్ద వ్యక్తులైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారుసామాజిక మాధ్యమాలపై నిరంతర నిఘా ఉందని వాస్తవాలకు విరు ద్ధంగా ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా, పోలీసు శాఖను అపఖ్యాతిపాలే సేలా పోస్టులు పెట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని



చెప్పారు ఏదైనా సమా చారాన్ని సామాజిక మాధ్యమాల్లో పంపించే ముందు నిజానిజాలు నిర్ధా రించుకోవాలని లేకపోతే చట్టపరమైన చిక్కులు తప్పవు అన్నారు

## ఘనంగా గ్యార్మీ వేడుకలు పెద్దవడుగూరు, బీసీ కాలనీలో.!!



**పెద్దవడుగూరు, అక్టోబర్ 16 (క్రైమ్ కౌంటర్ సిరాము.రిపోర్టర్)** మండల కేంద్రమైన పెద్దవడుగూరు, బీసీ కాలనీలో జండా కట్ట వద్ద గ్యార్మీ వేడుకలను స్థానిక ముస్లిం యువకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరుడు డవల,మాట్లాడుతూ గ్యార్మీ పండుగను ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ జీవలి, మహబూబాషా, మహమ్మద్ రఫీ, ముస్లిం సోదరులు అంత పాల్గొన్నారు,

## పారిశుద్ధ కార్యక్రమం పై అవగాహన పాల్గొన్న ఎంపీడీవో, యుఓపీఆర్డి




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** ఈనెల అనగా అక్టోబర్ 14 నుండి 16వ తేదీ వరకు గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమం పై, తడి పొడి చెత్త వేరు చేయుటలో మరియు ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వద్ద వర్మి ఎరువు తయారు చేయుట పై ,డ్వాక్రా గ్రూపులలోని వివో లకు ఎంపీడీవో రవికుమార్, యుఓపిఆర్డి శ్రీనివాసరావు , క్రోసూరు సచివాలయం టు కార్యదర్శి కోటేశ్వరరావు శిక్షణ ఇచ్చారు ఇ శిక్షణను నిన్నటితో ముగించారు

## ఎన్ హెచ్ఆర్పిసి విశాఖపట్నం ఉమెన్ సెల్ చైర్మన్ గా జి .పోలమ్మ ఎంపిక



**క్రైమ్ కౌంటర్ న్యూస్ , విజయవాడ** జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి సంస్థ ఉమెన్ సెల్ విశాఖపట్నం పట్టణ చైర్మన్ గా గర్భపు పోలమ్మ గారు ఎంపికయ్యారని ఉమెన్ సెల్ డైరెక్టర్ కే ఉమామహేశ్వరి గారు గురువారం నేషనల్ కోర్ కమిటీ మరియు లీగల్ అడ్వైజర్ కమిటీ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయని అన్నారు అంతరం ఉమామహేశ్వరి గారు మాట్లాడుతూ మహిళల పరీక్షరక్షణ సంరక్షణ బాల్యవివాహాలను అరికట్టే దిశగా జాతీయస్థాయిలో తెలుగు రాష్ట్రాల్లో సంస్థ నిర్వహిస్తుందని కావున నూతనంగా నియమితులైన మహిళ చైర్మన్లు సభ్యులు వాలంటరీస్ సంస్థ అభివృద్ధి కోసం గౌరవప్రదంగా కృషి పట్టుదలతో భారత రాజ్యాంగంలోని మహిళల చట్టాలను అవగాహన కల్పిస్తూ బాల్యవివాహాలను అరికట్టే విధంగా విధులు నిర్వహించాలని అధికారికంగా తెలియజేశారు

# సత్తెనపల్లి నియోజకవర్గంలో స్పీడ్ పెంచిన గజ్జల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** జల్లి వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జలనకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందినజల్లి వెంకట్రావు సుబ్బాయమ్మ ల కుమారుడు ప్రవీణ్ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వనిపెంట వీరారెడ్డి, యిర్మియా , వర్ల వెంకటరావు, కొత్తపల్లి చిన్న ఖుషి, వర్ల పెద్ద ఈశ్వరయ్య, చింతపల్లి వెంకట్రావు, వర్ల రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం నిర్మూలనకు "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్

**క్రైమ్ కౌంటర్ పల్నాడు జిల్లా బ్యూరో ఎం రవి** పల్నాడు జిల్లాలో నకిలీ మద్యం నిర్మూలనకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను ప్రవేశపెట్టినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే. శ్రీనివాస్ తెలిపారు. నరసరావుపేటలోని డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నకిలీ మద్యం గుర్తించే విధానాలు, యాప్ వినియోగం, ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు వంటి వివరాలను వెల్లడించారు. నకిలీ మద్యం గుర్తించడం ఎలా అంటే... మద్యం సీసాపై సీల్ హోలోగ్రామ్, బార్‌కోడ్ ఉంటాయి. వీటిని స్కాన్ చేస్తే ఎప్పుడు, ఎక్కడ తయారైంది, ఎటు నుంచి వచ్చింది, ఏ దుకాణానికి సరఫరా అయింది వంటి వివరాలు తెలుస్తాయి. నకిలీ మద్యమని తేలితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 14405కు ఫిర్యాదు చేయాలని, 24 గంటల్లోపు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను సెల్‌ఫోన్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇన్‌స్టాల్ చేసిన తర్వాత రెండు ఎంపికలు కనిపిస్తాయి – ఒకటి వినియోగదారుల కోసం, మరొకటి మద్యం దుకాణాల నిర్వహణ కోసం. వినియోగదారులు బాటిల్‌పైన ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి 'వెరిఫై ప్రోడక్ట్' ఎంచుకుంటే బ్యాచ్ నంబర్, తయారీ స్థలం, సరఫరా వివరాలు, బ్రాండ్ పేరు, ధర వంటి సమాచారం స్క్రీన్‌పై డిస్‌ప్లే అవుతుంది. నకిలీ మద్యమైతే 'డీటెయిల్స్ నాట్ ఫౌండ్' అని చూపిస్తుంది. ఈ యాప్ ద్వారా సమాచారం జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి డేటాబేస్‌కు చేరుతుంది. కల్తీ మద్యం నిర్మూలనకు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు డిపిఈఓ తెలిపారు. జిల్లాలో ఎక్కడా కల్తీ మద్యం లేదని, బార్లు మరియు వైన్ షాపులను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు వెల్లడించారు. పల్నాడు జిల్లాలో 142 లిక్కర్ షాపులు, 32 బార్లు ఉన్నాయి. ఈ యాప్ ద్వారా నాణ్యమైన మద్యం విక్రయాలకు దోహదపడుతుందని, మద్యం బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన తర్వాతే విక్రయించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. జిల్లాలో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించినట్లు తెలిపారు. ఎవరైనా బెల్ట్ షాపులు నడుపుతుంటే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, మద్యం సరఫరా చేసిన షాపు లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం ఉందంటూ తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తప్పవని డాక్టర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. అపోహలు, వదంతులు సృష్టించకూడదని, ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌పై అబద్ధాలు ప్రచారం చేసే అవకాశాలు లేవని అన్నారు. ప్రజలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అసలు మద్యం కొనుగోలు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాస ఉత్సవాలు

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** పల్నాడు జిల్లా కోసూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వెంకటరమణ ఆధ్వర్యంలో క్రోసూరులోని షాదీ ఖానా సమావేశ మందిరంలో గురువారం పోషణ మాస ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పోషకాహార ప్రదర్శనతో పాటు పోషకాహార వంటల పోటీలు కిషోర్ బాలికలకు మీరు తినే ఆహారం మీ పెరుగుదల అనే అంశంపై వ్యాసరచన పోటీలు , నిర్వహించి వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది. ఉత్తమ భర్తలకు ఉత్తమ భార్యలకు సత్కారం చేయడం జరిగింది. దీంతోపాటు విటమిన్లు రక్తహీనత పరిశుభ్రత వంటి అంశాలపై కిషోర్ బాలికలకు గర్భిణీలకు మరియు బాలింతలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ భోజన పదార్థాల్లో నూనె పంచదార చెడు క్రొవ్వును పెంచే పదార్థాలను తక్కువగా వాడి పోషకాలు ఎక్కువగా ఉండే పదార్థాలను అనగా పప్పు ఆకుకూరలు కోడిగుడ్లు రాగి పిండి వేరుశెనగ చెక్కలు ఎండు ఖర్జూరం మరియు కాయగూరలు ఎక్కువగా వాడాలని సూచించారు తద్వారా మన శరీరంలో ఊబకాయం రాకుండా శరీరం దృఢంగా ఉంటుందని సూచించారు మరి విశేషంగా బాల్య వివాహాలు నిరోధించడంలో తల్లిదండ్రులు



గణనీయ పాత్ర పోషించాలన్నారు సమాజం పట్ల అవగాహన కలిగించాలని కోరారు ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోటయ్య దేశం పార్టీ మండల అధ్యక్షులు మొగల్ జాన్ కాండ్రు కాశయ్య వేగుంట రాణి, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, వివిధ మండలాల ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** మేడికొండూరు మండలం పేరేచర్ల సెంటర్ లో ఆర్టిఏ ఆధ్వర్యంలో జరుగిన సూపర్ జీఎస్టీ – సూపర్



సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని నూతన జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాక మోటార్ వెహికల్స్ పై తగ్గిన ధరలపై అవగాహన కల్పించిన అనంతరం మోటార్ వెహికల్స్ ర్యాలీని ప్రారంభించిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆర్టిఏ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపావళి వేళ ప్రజల భద్రత కోసం క్రాకర్స్ గోడౌన్లపై ఆకస్మిక తనిఖీలు

## చీరాల ఆర్డీఓ, డీఎస్పీ, ఫైర్ డిపార్ట్‌మెంట్ సంయుక్త చర్య



**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:**దీపావళి పండుగ సందర్భంగా ప్రజల క్షేమం, భద్రత దృష్ట్యా చీరాల, వేటపాలెం మరియు కారంచేడు మండల పరిధిలో క్రాకర్స్ గోడౌన్లపై అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.
ఈ తనిఖీలను రెవిన్యూ డివిజనల్ అధికారి చీరాల గారు, డీఎస్పీ గారు, ఫైర్ డిపార్ట్‌మెంట్ ఏడీ రామకృష్ణ గారి సమక్షంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో



తహసీల్దార్ చీరాల, వేటపాలెం మరియు కారంచేడు మండలాల వారు కూడా పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా గోడౌన్ యజమానులకు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని, లైసెన్సు నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా ఉల్లంఘనలు జరగకూడదని అధికారులు హెచ్చరించారు. ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు, ఇబ్బందులు కలగకుండా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీపావళి సందర్భంగా ప్రజలు కూడా సురక్షితంగా పటాకులు పేల్చి పండుగను ఆనందంగా జరుపుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# బలుసుపాడు, తమ్మవరం, కాశిపాడు గ్రామాలలో జీఎస్టీ పై అవగాహన



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం పెదకూరపాడు మండలంలోని బలుసుపాడు, తమ్మారం, కాశిపాడు గ్రామాలలో బుధవారం పెదకూరపాడు మండల కూటమి నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అర్తిమల్ల రమేష్, ఏటుకూరి బ్రహ్మయ్య, బెల్లంకొండ గోపాలరావు, వడ్లమూడి అప్పారావు, గల్లా బాబురావు, భాష్యం ఆంజనేయులు,



మద్దినేని సత్యనారాయణ, గల్లా శివనాగరాజు, హంద్ర ప్రసాద్, సరిపుడి గోపి, ఏటుకూరి అరవింద్ బాబు, ముంతాజ్ గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# చీరాల బోస్‌నగర్‌లో మాబు సుభాని జెండా ఊరేగింపు -ఘనంగా ఏర్పాట్లు





**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం :**చీరాల ప్రసాద్ థియేటర్ సమీపంలోని బోస్‌నగర్‌లో వెలసి ఉన్న మాబు సుభాని జెండా చెట్టు వద్ద ఈ శుక్రవారం జెండా ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. జెండా ఊరేగింపులో యావత్ చీరాల ప్రజానీకం కులమతాలకు అతీతంగా పాల్గొని భక్తి, ఐక్యతకు నిదర్శనంగా నిలవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ పవిత్ర జెండా ఊరేగింపు అనంతరం ఎల్లుండి (శనివారం) దీపారాధన కార్యక్రమం కూడా జరగనుంది. ఈ రెండు రోజుల మహోత్సవాలకు అందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని జెండా కమిటీ బోస్‌నగర్ సభ్యులు తెలిపారు. ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జెండా కమిటీ సభ్యులు నాగూర్ వలి గారు, వెంకీ గారు కృషి చేస్తున్నారు. సుభాని జెండా మహోత్సవంలో కలుసుకుందాం %–% ప్రేమ, భక్తి, ఐక్యతతో!

# లతా హాస్పిటల్ సౌజన్యంతో చీరాల నవాబుపేటలో ఉచిత వైద్య శిబిరం






**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:**బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని నవాబుపేటలో లతా హాస్పిటల్ సౌజన్యంతో గురువారం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో వైద్యులు రోగులను పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన చికిత్స సూచనలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమం స్థానిక పెద్దల సహకారంతో సాఫల్యవంతంగా సాగింది.

లతా హాస్పిటల్ ప్రధాన వైద్యులు డాక్టర్ శేఖర్ (జనరల్ ఫిజీషియన్) మాట్లాడుతూ, "ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మా ప్రధాన లక్ష్యం. ప్రతి ఒక్కరి ఆరోగ్యమే మా ప్రాధాన్యం" అని తెలిపారు.

హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ రాజ్‌కుమార్ (చిన్నపిల్లల వైద్య నిపుణులు) మాట్లాడుతూ, పేదల సేవలో ముందుండటం తమ ధర్మంగా భావిస్తున్నామని తెలిపారు. చీరాల నియోజకవర్గంలో తరచూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు ఉచిత పరీక్షలు, మందులు అందిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ శిబిరంలో డాక్టర్ వెంకటరమణ (జనరల్ సర్జన్) కూడా పాల్గొని రోగులకు సలహాలు ఇచ్చారు. లతా హాస్పిటల్ వైద్య బృందం మొత్తం ప్రజలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండే విధంగా సేవలందిస్తున్నట్లు తెలియజేశారు.

నవాబుపేటలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించటంలో సహకరించిన పఠాన్ ఇంతియాజ్ ఖాన్, స్థానిక పెద్దలు మరియు ప్రజలకు లతా హాస్పిటల్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ ఒక్కరోజు మెడికల్ క్యాంపులో సుమారు 210 మంది నిరుపేదలు, వృద్ధులు వైద్య పరీక్షలు చేయించుకుని, అవసరమైన మందులు ఉచితంగా పొందారు.

లతా హాస్పిటల్ నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాలు పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. స్థానికులు లతా హాస్పిటల్ సేవాభావాన్ని ప్రశంసిస్తూ తమ కృతజ్ఞతలు తెలిపారు.

# కొండవీడు కోట పర్యాటక అభివృద్ధికి చర్యలు -జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**క్రైమ్ కౌంటర్‌పల్నాడు జిల్లా బ్యూరో యం. రవి** రాష్ట్ర రాజధాని అమరావతికి సమీపంలో ఉన్న చారిత్రక, సుందరమైన పర్యాటక ప్రాంతమైన కొండవీడు కోట అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కీలక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. కోట అభివృద్ధి కోసం అటవీ శాఖ, పర్యాటక శాఖల నుంచి అవసరమైన అనుమతులు, నిధులు సమకూర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాగే పరిశ్రమల సీఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశాలను పరిశీలిస్తున్నామని ఆమె తెలిపారు.

గురువారం ఉదయం కొండవీడు కోటను సందర్శించిన కలెక్టర్ కృతిక శుక్లా, కోటకు చేరుకునే ఘాటు రోడ్డు అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అయితే, ఈ ఘాటు రోడ్డును ప్రధాన రహదారులతో అనుసంధానించే మార్గంలో మరమ్మతు పనులు అవసరమని, వీటిని త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

పర్యాటకులకు మెరుగైన అనుభవం అందించేందుకు కాయకింగ్, ట్రెక్కింగ్, బోటింగ్ వంటి కార్యకలాపాలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అంతేకాక, నైట్ క్యాంపింగ్ సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు.

కొండవీడు కోట అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఎప్పటికప్పుడు అధికారులకు విలువైన సూచనలు అందజేస్తూ సహకరిస్తున్నారని కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్శన కార్యక్రమంలో డీఎఫ్ఓ కృష్ణప్రియ, ఆర్డీవో మధులతతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కొండవీడు కోటను ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ చర్యలు ఊపందుకుంటాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాల ద్వారా కొండవీడు కోట చారిత్రక, సాంస్కృతిక విలువలను కాపాడుతూనే, రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త ఊపిరి లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ముప్పాళ్ళ మండలం కుందురు వారి పాలెం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారూరి పద్మావతి రామలింగారెడ్డి, పల్నాడు జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఇందూరి నర్సింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రెండేఎద్దుల వెంకటేశ్వర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చావా రమేష్ బాబు, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కళ్ళం శివరామిరెడ్డి, సర్పంచ్ సైకం వెంకటప్పరెడ్డి, ఎంపీటీసీ మేడ వెంకటరమణ వీరాంజనేయులు, బత్తుల బాలకోటి, షేక్ మస్తాన్వలి, ఏరువ అప్పిరెడ్డి, సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, బత్తుల సాంబశివరావు, జింక జగన్మోహన్రావు, కొండ్రతి శ్రీనివాస్, సురేంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రచ్చబండ కార్యక్రమం!



**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పట్టణంలోని 7వ వార్డు నందు వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు పాల్గొని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించారు. ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని వెంకటేష్ పేర్కొన్నారు. అనంతరం కోటి సంతకాల సేకరణలో భాగంగా పెద్ద ఎత్తున సంతకాల సేకరణ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,యాతం మేరి బాబు, యాతం క్రాంతి, పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదకూరపాడు గ్రామానికి చెందిన కాకతీయ ప్రైవేట్ కళాశాల ఉపాధ్యాయుడు షరీఫ్ కు టీచర్స్ ఎక్స్ లెన్సీ





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమొక్రటిక్ వారి ఆధ్వర్యంలో " టీచర్స్ ఎక్సలెన్సీ అవార్డు" ని అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పెదకూరపాడు గ్రామంలోని కాకతీయ ప్రవేట్ విద్యాసంస్థల్లో గణిత ఉపాధ్యాయుడు గా గత 23 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ ఎందరోనో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన షేక్ మస్తాన్ షరీఫ్ కి మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మరియు గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు చేతుల మీదుగా టీచర్ అవార్డును గురువారం కళాశాల యాజమాన్యం అందచేశారు. షరీఫ్ మాస్టారును ను కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల సెక్రటరీ %డ% కరస్పాండెంట్ దీవి లలిత బాబు మాట్లాడుతూ అంకిత భావంతో, నిబద్ధతతో వృత్తికే వన్నె తెచ్చేలా పనిచేసే షరీఫ్ కి అవార్డు రావడం ఎంతో ఆనందం కలిగించింది అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ శీలంనేని సాంబశివరావు, సొసైటీ ప్రెసిడెంట్ శ్రీమతి శీలంనేని ఇందిరాదేవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పనిచేసిన ఇంటికే కన్నం

కూర్మన్నపాలెం, అక్టోబరు 16 తాను పని చేస్తున్న ఇంట్లోనే దొంగతనం చేసిన మహిళతో పాటు ఆమెకు సహకరించిన సోదరిని దువ్వాడ క్రైమ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రెండున్నర తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. క్రైమ్ ఎస్ఐ నరసింహులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 86వ వార్డు రాజీవ్ నగర్‌లో నివాసం ఉంటున్న వి.నరసింగరావు ఇంట్లో అనకాపల్లి జిల్లా సోమలింగపురానికి చెందిన కె.నాగమణి పని చేసేది. ఈ నెల ఒకటిన నరసింగరావు కుటుంబ సభ్యులెవరూ ఇంట్లో లేని సమయంలో బీరువా తెరిచి బంగారు చెవిదిద్దులు, పచ్చల హారాన్ని నాగమణి తస్కరించింది. వాటిని తన చెల్లి మంగకు ఇచ్చి విక్రయించాలని చెప్పింది. చోరీ జరిగిన విషయాన్ని ఆలస్యంగా గమనించిన నరసింగరావు దువ్వాడ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నాగమణిని విచారించడంతో ఆమె నేరం అంగీకరించింది. ఈ మేరకు అక్కాచెల్లెళ్లను అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.



# స్వర్ణాంధ్ర సాధనలో జీఎస్టీ 2.0 గొప్ప గేమ్ చేంజర్

మద్దిలపాలెం, అక్టోబరు 16 పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థికాభివృద్ధిలో, స్వర్ణాంధ్ర సాధనలో జీఎస్టీ 2.0 గొప్ప గేమ్ చేంజర్‌గా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు. ఈ శుభ పరిణామంతో భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్‌పై అవగాహనలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో గురువారం ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం చరిత్రాత్మక నిర్ణయమన్నారు. 1990లో ఎల్పీజీ (లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్)లా ఇది అనూహ్య ఫలితాలను ఇస్తుందనిన్నారు. జీఎస్టీని నాలుగు స్లాబ్‌ల నుంచి రెండింటికి తగ్గించడం హర్షణీయమన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడంలో జీఎస్టీ 2.0 చుక్కానిలా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రేట్ వైజాగ్ ఫెస్టివల్ మంచి ప్లాట్‌పామ్‌గా నిలుస్తోందన్నారు. ఈ నెల 19 వరకు జరిగే ఈ ఫెస్టివల్‌ను ప్రజలందరూ విజయవంతం చేయాలని హరేంధిర ప్రసాద్ కోరారు.

అనంతరం ఫెస్టివల్‌లో ఏర్పాటు చేసిన 60 స్టాళ్లను ఆయన సందర్శించి, నూతన జీఎస్టీ స్లాబ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రాష్ట్ర జీఎస్టీ అదనపు కమిషనర్ సీతారాం శేఖర్, జిల్లా పర్యాటకశాఖ అధికారిణి జె.మాధవి, యూసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యవేణి, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీపతి, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సినిమా



# వరుసగా వంద కోట్ల సినిమాలు.. హిట్లతో జోష్ మీదున్న హీరో..

సినీరంగంలో హీరోగా, దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకోవడం అంత సులభం కాదు. ఎన్నో సవాళ్లు, కష్టాలు ఎదుర్కొని తమకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్న తారలు గురించి చెప్పక్కర్లేదు. గాడ్ ఫాదర్ లేకపోయినా.. ఫ్యామిలీ పరిస్థితులు సహకరించకపోయినా.. తమ ప్రతిభను నమ్ముకుని ఇండస్ట్రీలో సక్సెస్ అయినవారు ఉన్నారు. అయితే కొడుకులు ఎంత సక్సెస్ అయినప్పటికీ తల్లిదండ్రులు మాత్రం ఇంకా సింపుల్ గానే తమ జీవితాలను గడుపుతున్నారు. ఉదాహరణకు పాన్ ఇండియా స్టార్ హీరో యష్.. స్టార్ డమ్ సంపాదించుకున్నప్పటికీ ఆయన తండ్రి మాత్రం ఇంకా బస్ డ్రైవర్ గానే విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే మరో హీరో తండ్రి సైతం ఇంకా జిరాక్స్ నడిపిస్తూనే ఉన్నారట. ఓవైపు తనయుడు వరుసగా వంద కోట్ల సినిమాలతో హిట్స్ అందుకుంటున్నా.. తన తండ్రి మాత్రం జిరాక్స్ షాప్ నడిపిస్తూ లైఫ్ లీడ్ చేస్తున్నారట. ఆ హీరో మరెవరో కాదండి.. ప్రస్తుతం కోలీవుడ్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తోన్న హీరో ప్రదీప్ రంగనాథన్.ప్రస్తుతం తమిళం, తెలుగులో దూసుకుపోతున్న యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్. కోమలి సినిమాతో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చిన ప్రదీప్.. లవ్ టుడే సినిమాతో హీరోగా మారాడు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే.. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ మూవీ వంద కోట్లు వసూలు చేసింది. ఇక ఈ తర్వాత డ్రాగన్ సినిమాతో మరో వందకోట్ల కలెక్షన్స్ రాబట్టాడు. ఇక ఇప్పుడు హీరోగా మూడో సినిమా డ్యూడ్ సినిమాతో అడియన్స్ ముందుకు వస్తున్నాడు. ఈ చిత్రం అక్టోబర్ 17న విడుదల కానుంది.ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా తమిళ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రదీప్ మాట్లాడుతూ.. తన ఫ్యామిలీ గురించి చెప్పుకొచ్చాడు. ఇప్పటికీ తన తండ్రి జిరాక్స్ షాప్ నడుపుతున్నారని.. ఆయనకు బయట కనిపించడం ఫేమ్ అవ్వడం ఇష్టం ఉండదని అన్నారు. ఆయనకు కార్ కొనిస్తానని చెప్పినా.. ఇప్పటికీ బస్ లోనే వెళ్తారని.. సింపుల్ బ్యాక్ గ్రౌండ్ ఫ్యామిలీ నుంచి వచ్చిన తాను ఇంజనీరింగ్ లోనే షార్ట్ ఫిల్మ్స్ స్టార్ట్ చేశానని.. అప్పుడు తన తండ్రి బాధపడ్డారని అన్నారు. ఇది హాబీ కోసమే.. కెరీర్ కాదని చెప్పానని.. కానీ కోమలి రిలీజ్ అయ్యాక అదే కెరీర్ అని తన తండ్రికి చెప్పినట్లు గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ప్రదీప్ చేసిన కామెంట్స్ ఫిల్మ్ వర్గాల్లో వైరలవుతున్నాయి.





# యాపిల్ ఎలా తింటే మంచిది.. తొక్కతోనా.. తొక్క లేకుండనా..?

ప్రతి రోజు ఒక యాపిల్ తింటే డాక్టర్ అవసరం ఉండదు అనే మాట మనకు తెలిసిందే. యాపిల్ పండు మన ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. అయితే చాలా మంది యాపిల్‌ను తొక్క తీసి తింటే.. మరికొందరు తొక్కతో సహా తింటారు. నిజానికి ఏ పద్ధతి సరైనదో ఇప్పుడు తెలుసుకుందాం.తొక్కతో తింటేనే ఎక్కువ ప్రయోజనాలు

చాలా మంది పరిశుభ్రత లేదా రుచి కారణంగా యాపిల్ తొక్క తీసి తింటారు. కానీ మీరు యాపిల్ తొక్క తీయకుండా తింటే మీకు ఎక్కువ పోషకాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. యాపిల్ పండు లోపలి భాగం (కోర్) ఫైబర్, విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్లతో నిండి ఉన్నప్పటికీ, యాపిల్ తొక్కలో అనేక అదనపు, ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి.

యాపిల్ పండును తొక్కతో తింటే కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు:

ఊపిరితిత్తుల రక్షణ

యాపిల్ తొక్కలో క్వెర్సెటిన్ అనే ముఖ్యమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనం ఉంటుంది. ఇది అనేక రకాల వ్యాధుల నుంచి మన ఊపిరితిత్తులను రక్షించడానికి సహాయపడుతుంది.గుండెకు ఆరోగ్యం

యాపిల్ తొక్కలలో కనిపించే యాంటీఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడానికి తోడ్పడతాయి. దీని ఫలితంగా మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

బరువు తగ్గడంలో సహాయం

యాపిల్ తొక్కలు పోషకాలతో నిండి ఉంటాయి. ముఖ్యంగా దీనిలోని అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా మీకు ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీనివల్ల మీరు అతిగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గడానికి బాగా సహాయపడుతుంది.

ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ

యాపిల్ తొక్కల్లోని ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, గ్యాస్ లేదా ఉబ్బరంతో బాధపడేవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా ఇది కాలేయ ఎముకల ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది.

విటమిన్లు, మినరల్స్ నిధి

యాపిల్ తొక్కలో విటమిన్లు %ూ, ఖ, జ% తో పాటు పొటాషియం, కాల్షియం, పాస్ఫరస్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కిడ్నీలు, గుండె, మెదడు, చర్మం, ఎముకల ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

యాపిల్‌ను తినే ముందు పండును బాగా కడిగి, శుభ్రం చేసుకుని తొక్కతో సహా తినడం ఆరోగ్యానికి అత్యంత ప్రయోజనకరమైన పద్ధతి. అందుకే యాపిల్ తినేటప్పుడు తొక్క తీయకుండా తినడం అలవాటు చేసుకోండి.



# వామ్మో.. చేతులను ఎక్కువగా కడుగుతున్నారా..?

కరోనా వచ్చిన తర్వాత పరిశుభ్రత పెరగింది. ముఖ్యంగా చేతులు కడుక్కోవడంలో. ఇక అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే జరుపుకుంటారు. పరిశుభ్రత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి దీనిని నిర్వహిస్తారు. చేతులు కడుక్కోవడం అనేది అతి ముఖ్యమైన అలవాటు. ఇది విరేచనాలు, జలుబు, ఫ్లూ, కోవిడ్ వంటి అనేక వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. తినడానికి ముందు, టాయిలెట్ తర్వాత, బయటి వస్తువులను తాకిన తర్వాత చేతులు కడుక్కోవడం ఎప్పుడూ మంచిదే. అయితే నిపుణులు దీనిపై ఒక హెచ్చరిక కూడా చేస్తున్నారు. తరచుగా చేతులు కడుక్కోవడం వల్ల కూడా మనకు హాని కలుగుతుంది. చేతులను అతిగా కడుక్కోవడం వల్ల శరీరంలో కలిగే సమస్యలు ఏమిటో తెలుసుకుందాం.ఎక్కువగా చేతులు కడుక్కోవడం వల్ల వచ్చే సమస్యలు:

మనం సబ్బులు, హ్యాండ్ వాష్‌లను ఎక్కువగా ఉపయోగించినప్పుడు.. చర్మం యొక్క సహజ రక్షణ వ్యవస్థ దెబ్బతింటుంది. చర్మంలోని సహజ నూనెలు, మంచి బ్యాక్టీరియా తొలగిపోతాయి. దీని వల్ల ఈ సమస్యలు వస్తాయి..

చర్మం దురద : సబ్బుతో తరచుగా చేతులు కడగడం వల్ల చర్మం పై పొర తొలగిపోతుంది. దీనివల్ల చర్మం పొరలుగా మారుతుంది. దురదగా ఉంటుంది. కొన్నిసార్లు పగుళ్లు కూడా వస్తాయి.సహజ నూనె కోల్పోవడం: చర్మంలోని సహజ నూనెలు చేతులను సాఫ్ట్‌గా ఉంచుతాయి. తరచుగా కడగడం వల్ల ఈ నూనె తొలగిపోయి.. చర్మం పొడిగా, నిర్జీవంగా మారుతుంది.

తామర సమస్య: ఇప్పటికే తామర సమస్య ఉన్నవారికి, తరచుగా చేతులు కడుక్కోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతుంది. దీనివల్ల చేతులు చికాకుగా, ఎర్రగా మారతాయి.

చర్మశోథ : చేతులను అతిగా కడుక్కోవడం వల్ల కాంటాక్ట్ చర్మశోథ వస్తుంది. దీని వలన చర్మం వాపు వస్తుంది. దురద, ఎరుపు రంగులోకి మారుతుంది.

ఇన్ఫెక్షన్ ప్రమాదం : చర్మం పగిలిపోయినప్పుడు లేదా పగుళ్లు ఏర్పడినప్పుడు.. బ్యాక్టీరియా సులభంగా లోపలికి ప్రవేశిస్తుంది. ఇది నిజానికి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదాన్ని మరింత పెంచుతుంది.

చేతులు ఎప్పుడు, ఎలా కడుక్కోవాలి..?

చేతులు కడుక్కోవడం చాలా అవసరం. అయితే అవసరమైనప్పుడు మాత్రమే కడుక్కోవడం మేలు.

# ఆస్ట్రేలియా చేరుకోగానే విరాట్ కోహ్లీ సంచలన ట్వీట్..

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటనకు చేరుకున్న కొన్ని గంటల్లోనే చేసిన ఒక పోస్ట్ సోషల్ మీడియాలో కలకలం రేపింది. ఆస్ట్రేలియాతో జరగబోయే మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో కోహ్లీ చేసిన ఈ మెసేజ్ తన వన్డే భవిష్యత్తుపై తీవ్ర చర్చకు దారి తీసింది. ముఖ్యంగా 2027 వన్డే ప్రపంచకప్ దృష్ట్యా, కోహ్లీ చేసిన ఈ వ్యాఖ్యలు అభిమానులలో మరింత ఆసక్తిని పెంచాయి. ఇంతకీ కోహ్లీ లో ఏం పోస్ట్ చేశారు? హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దీనిపై ఎలా స్పందించారు? వంటి వివరాలు తెలుసుకుందాం.భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అక్టోబర్ 16న ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టిన కొద్దిసేపటికే తన అకౌంట్‌లో ఒక సీక్రెట్ మెసేజ్ పోస్ట్ చేశారు. సాధారణంగా వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి ఇష్టపడని కోహ్లీ చేసిన ఈ పోస్ట్ ఆయన వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలకు దారి తీసింది. 2027 ప్రపంచకప్‌లో ఆడతారా లేదా అనే ప్రశ్నలు ఎదురవుతున్న నేపథ్యంలో కోహ్లీ "నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే, నువ్వు నిజంగా ఓడిపోతావు" అంటూ పోస్ట్ చేశారు.కోహ్లీ చేసిన ఈ ట్వీట్ వెంటనే వైరల్‌గా మారింది. ఈ మాటల వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇది తనపై విమర్శలు చేసేవారికి, రిటైర్మెంట్ గురించి మాట్లాడేవారికి కోహ్లీ ఇచ్చిన సమాధానమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరిద్దరి రీఎంట్రీ పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారి తీశాయి.

వెస్టిండీస్‌తో సిరీస్ ముగిసిన తర్వాత గంభీర్ మాట్లాడుతూ.. "వారు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ) క్వాలిటీ ప్లేయర్లు. వారి అనుభవం చాలా విలువైనది. 2027 ప్రపంచకప్‌కు ఇంకా రెండున్నర సంవత్సరాలు ఉన్నందున, ప్రజెంట్ పరిస్థితుల మీద దృష్టి పెట్టడం ముఖ్యం. కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఆటగాళ్లు, వారి రాక



జట్టుకు పెద్ద బూస్ట్ అవుతుంది. ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం కావాలని కోరుకుంటున్నా, ముఖ్యంగా ఆస్ట్రేలియాలో జట్టు అద్భుతమైన ప్రదర్శన చేయాలి" అని అన్నారు.గంభీర్ వ్యాఖ్యల తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌లో రోహిత్, కోహ్లీ పేలవంగా ఆడితే, వారిని వన్డే జట్టు నుంచి తప్పిస్తారేమో అనే ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికి ప్రతిగానే కోహ్లీ పోరాటం చేయకుండా తగ్గేది లేదంటూ ఈ పోస్ట్ చేశారని అభిమానులు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటన సీనియర్ క్రికెటర్ల కెరీర్‌ను ప్రభావితం చేసిన చరిత్ర ఉంది. గతంలో రోహిత్, కోహ్లీ ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆడటానికి వచ్చినప్పుడు, ఆ పర్యటన తర్వాతే ఇద్దరూ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు.

చివరిసారిగా కోహ్లీ భారత జట్టు కోసం ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. ఆ టోర్నమెంట్‌లో కఠినమైన పిచ్‌లపై కూడా కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును అన్ని గ్రూప్-స్టేజ్ మ్యాచ్‌లలో విజయతీరాలకు చేర్చాడు. 2025లో ఆస్ట్రేలియా టూర్ తర్వాత కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడమే కాకుండా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున తన మొదటి ఐపీఎల్ టైటిల్‌ను కూడా గెలుచుకోవడం విశేషం.

# సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో అభిషేక్ శర్మ ఎంట్రీ వెనుక ఇంత కథ ఉందా..

భారత టీ20ఐ జట్టు ఓపెనర్ అభిషేక్ శర్మ ఆసియా కప్ 2025లో అద్భుతంగా రాణించి, జట్టును ఛాంపియన్‌గా నిలపడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్ టాలెంటును టీమిండియా మాజీ హెడ్ కోచ్ ఎప్పుడో గుర్తించారు. ఆయన కారణంగానే అభిషేక్ శర్మకు ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో ఒక అరుదైన అవకాశం లభించింది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా బౌలర్లను భయపెడుతున్న ఈ బ్యాట్స్‌మెన్, సన్‌రైజర్స్ హైదరాబాద్?లోకి ఎలా వచ్చారనే కథ చాలా ఆసక్తికరంగా ఉంది.అభిషేక్ శర్మ తండ్రి రాజ్‌కుమార్ శర్మ ఇటీవల ఒక పాడ్‌కాస్ట్ సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్?లో అభిషేక్ ఎంట్రీకి సంబంధించిన సీక్రెట్ బయటపెట్టారు. 2018లో కేవలం 17 ఏళ్ల వయస్సులో అభిషేక్ శర్మను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి తీసుకుంది. తన తొలి మ్యాచ్‌లోనే అభిషేక్ 19 బంతుల్లో 46 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అయినప్పటికీ, ఆ సీజన్‌లో అతనికి కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఆ తర్వాత సీజన్‌లో, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతున్న శిఖర్ ధావన్?ను తమ జట్టులో చేర్చుకోవడానికి ప్రయత్నించింది.ఢిల్లీ క్యాపిటల్స్ శిఖర్ ధావన్‌ను కోరినప్పుడు, సన్‌రైజర్స్ హైదరాబాద్? మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్ శిఖర్ ధావన్‌కు బదులుగా అభిషేక్ శర్మను తమకు ఇవ్వాలని కోరారని రాజ్‌కుమార్ శర్మ వివరించారు. "అభిషేక్ శర్మనే ఎందుకు కావాలి?" అని లక్ష్మణ్‌ను అడగగా, "నాకు తెలియదు, కానీ రాహుల్ ద్రవిడ్ ఈ అబ్బాయి చాలా టాలెంటెడ్ అని, భవిష్యత్తులో చాలా గొప్పగా ఆడతాడని చెప్పాడు" అని లక్ష్మణ్ చెప్పారట. అలా, రాహుల్ ద్రవిడ్ అంచనా, సిఫార్సు కారణంగానే 2019 నుంచి అభిషేక్ శర్మ సన్ రైజర్స్ తరపున ఆడుతున్నాడు. ఇక్కడే తన టాలెంటును ప్రదర్శించడానికి అతడికి సరైన అవకాశం లభించింది. అభిషేక్ శర్మ సన్ రైజర్స్ తరపున ఇప్పటివరకు 74 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మ్యాచ్‌లలో 27.10 సగటుతో 1753 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టీమిండియా తరపున 24 టీ20ఐ మ్యాచ్‌లలో 36.91 సగటుతో 849 పరుగులు సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అభిషేక్ శర్మ ఆసియా కప్ 2025లో అత్యధిక పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. అంతకుముందు 2018లో భారత్ అండర్-19 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో కూడా అభిషేక్ మెయిన్ ప్లేయర్.

Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jaganna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.